ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 12.07.2024 సమయం : 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో మహిళలు, విద్యార్థులు యువత సమస్యలపై పోరాటం చేసి, BJP ని మరింత బలోపేతం చేయాలని BJP రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి, కిషన్ రెడ్డి – కార్యకర్తలకు పిలుపునిచ్చారు.
2. సంక్షేమం అభివృద్ధి, రెండింటినీ సమపాళ్లలో కొనసాగించడానికి రాష్టానికి ఆదాయం తెచ్చే విధంగా లక్ష్యాలను నిర్ధేశించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
3. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో డెంగ్యూ నివారణ కు వివిధ విభాగాల అధికారులు సమన్వయం తో కృషి చేయాలని జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి ఆదేశించారు.
4. రాష్ట్రంలో నేటి నుంచి మూడో రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పసుపు రంగు హెచ్చరిక జారీ చేసింది.

BJP రాష్ట్ర కార్యవర్గ విస్తృత సమావేశం

రాష్ట్రంలో మహిళలు, విద్యార్థులు యువత సమస్యలపై పోరాటం చేసి, BJP ని మరింత బలోపేతం చేయాలని BJP అధ్యక్షులు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, G కిషన్ రెడ్డి పార్టీ కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. రంగా రెడ్డి జిల్లా శంషాబాద్ లో ఈరోజు ఏర్పాటయిన పార్టీ రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజలు BJP ని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్నీ విశ్వసిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్నీ స్థానాల్లో పోటీ చేసి, పార్టీ ని మరింత బలోపేతం చేయాలన్నారు. గ్రామ స్థాయి నుంచీ సభ్యత్వ నమోదు ను పకడ్బందీగా చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు హామీలను చేయకపోవటంపై పోరాటానికి సిద్ధం కావాలన్నారు. కేంద్రంలో మూడో సారి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం దేశాన్ని సుభిక్షంగా మారుస్తుందని విశ్వాసం వ్యక్తం చేస్తూ, ఆయనకు ధన్యవాదాలు తెలిపుతూ , కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం తీర్మానం ఆమోదించింది. పార్టీ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రతిపాదించిన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ తీర్మానాన్ని పార్టీ పార్లమెంటరీ బోర్డు సభ్యులు DK అరుణ సమర్ధించారు. మరో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రాజ్య సభ సభ్యులు Dr K లక్ష్మణ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, పదాధికారులు, వివిధ మోర్చాల రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు.

(MSL)

BJP-లెజిస్లేచర్ పార్టీ సమావేశం:

రానున్న శాసనసభ సమావేశాలలో రైతులు, యువజనుల ప్రయోజనాల పరిరక్షణలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీయాలని BJP లెజిస్లేటివ్ పార్టీ సమావేశం నిర్ణయించింది. పార్టీ

శాసనసభా పక్ష నాయకులు మహేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రానున్న శాసన సభ సమావేశాలలో పార్టీ అనుసరించాల్సిన వైఖరిపై చర్చించారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెసు పార్టీ ఇచ్చిన హామీలు అమలు దిశగా చర్యలు లేకపోవటంతో పాటు, జాబ్ క్యాలెండర్ వంటి అంశాలపై ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై చర్చించినట్లు BJP శాసనసభ్యులు తెలియజేశారు.

(MSL)

సీఎం-సమీక్ష

ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి, రెండింటినీ సమపాళ్లలో కొనసాగించడానికి ఆదాయ వనరులను పెంచుకోవలసిన అవసరం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చెప్పారు. రాష్టానికి ఆదాయం తెచ్చిపెట్టే విభాగాలన్నీ నిర్ణీత నెలవారి లక్ష్యాలను నిర్ధేశించుకుని పనిచేయాలని అధికారులను ఆదేశించారు. పన్నుల ఎగవేత లేకుండా అన్ని విభాగాలు కఠినంగా వ్యవహరించాలని స్పష్టంచేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి పూర్తిస్థాయి బడ్జెట్‌ను రూపొందించాల్సిన నేపథ్యంలో రాష్ట్రానికి ఆదాయ వనరులు సమకూర్చే ఆర్థిక, వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్స్, గనులు శాఖ అధికారులతో ముఖ్యమంత్రి నిన్న ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో నిర్ధేశించుకున్న వార్షిక లక్ష్యాలను చేరుకోవాలంటే ప్రతి నెలా టార్గెట్ పెట్టుకుని రాబడి సాధించాలని, ఇకనుంచి ప్రతి నెలా పరిస్థితులను సమీక్షిస్తామని చెప్పారు.

(పీఎన్)

డెంగ్యూ:

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో  డెంగ్యూ  నివారణ కు వివిధ విభాగాల అధికారులు సమన్వయం తో కృషి చేయాలని జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి  కాట

ఆదేశించారు. డెంగ్యూ సోకిన వారి నివాసం చుట్టూ పక్కల మిగిలిన వారికి వ్యాధి సోకకుండా తగిన చర్యలు తీసుకోవాలని, జిల్లా వైద్య శాఖ అధికారుల నుంచి డెంగ్యూ వివరాలు తీసుకోవాలని సూచించారు. అలాగే డెంగ్యూ హాట్ స్పాట్ ప్రదేశాలు, నివారణ గురించి పాఠశాలలు, వసతి గృహాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. వర్షం నీళ్లు నిలిచే పాయింట్ల వద్ద సంపుల నిర్మాణానికి సంబంధించి వెంటనే ప్రతిపాదనలు పంపాలని, వ్యర్థాల పాయింట్ల తొలగింపును వేగవంతం చేయాలని కోరారు. కమిషనర్ ఈ ఉదయం జోనల్ అధికారులతో ఈ విషయాలపై సమీక్షించారు.

(MSL)

కాంగ్రెస్-కురియన్ కమిటీ:

గడచిన పార్లమెంటు ఎన్నికల్లో  కాంగ్రెసు పార్టీ ఓటమి పాలైన స్థానాల్లో అందుకు కారణాలను విశ్లేషించేందుకు ఏర్పాటయిన ముగ్గురు సభ్యుల సంఘం ఈ రోజు హైదరాబాద్ పార్టీ కార్యాలయం గాంధీ భవన్ లో రెండో రోజు సమావేశాలను కొనసాగిస్తోంది. కురియన్ నేతృత్వంలో AICC కమిటీ ఈ రోజు శాసనసభ్యులు, పోటీ చేసి విఫలమైన పార్టీ అభ్యర్థులు, జిల్లాల అద్యక్షులతో  చర్చలు నిర్వహిస్తోంది. కాగా పార్లమెంటు నియోజక వర్గాల వారీ అభ్యర్థులు, ఇతర ముఖ్య నాయకులతో కమిటీ నిన్న సమావేశమై వారి నుంచి పలు వివరాలను తెలుసుకుంది.

(MSL)

SLBC -కోమటిరెడ్డి వెంకటరెడ్డి

గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే SLBC ప్రాజెక్టు సొరంగం పనులు నిలిచిపోయాయని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే  నల్లగొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించామని రోడ్లు భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.. జిల్లాకు సాగు తాగు నీరందించేందుకు ఉద్దేశించిన SLBC  సొరంగమార్గం ప్రాజెక్టు  పూర్తి చేసేందుకు  2 వేల

200 కోట్ల రూపాయలను కేటాయించామని తెలిపారు. పెండింగ్ లో ఉన్న బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కూడా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీల మేరకు త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు కట్టించనున్నామని ఆయన వెల్లడించారు.

(పీటీసీ, నల్లగొండ)

భద్రాచలం-యోగితా రాణా

కేంద్ర ప్రభారి అధికారి, కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సంయుక్త కార్యదర్శి యోగితా రాణా దంపతులు ఈ రోజు భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ యోగిత రాణ నిన్న కొత్తగూడెం జిల్లాలో పర్యటించారు. జిల్లా కలెక్టర్ తో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సంపూర్ణత అభియాన్ లక్ష్యాలను 100 శాతం సాధించాలని తెలిపారు.

(పీటీసీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా)

సంపూర్ణత అభియాన్- షెడ్యూల్డ్ బైట్

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంపూర్ణత అభియాన్ వల్ల తమ గ్రామం ఎంతో అభివృద్ధి చెందుతుందని మహబూబాబాద్ జిల్లా గంగారం మండలానికి చెందిన రైతు రమేష్ అన్నారు. తనకున్న రెండు ఎకరాల పొలానికి అధికారులు భూసార పరీక్షలు నిర్వహించి ఏ పంట వేయాలనే దానిపై అవగాహన కల్పించారని ఆకాశవాణి తో మాట్లాడుతూ తెలిపారు.

(బైట్ రైతు రమేష్)

అని అన్నారు.

(మహబూబాబాద్ జిల్లా,పి.టి.సి.)

కామారెడ్డి-కలెక్టర్

కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లో నీటి పారుదల, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించి ఆయా శాఖల ద్వారా చేపట్టిన నూతన నిర్మాణాలు రిపేర్ల పురోగతిపై శాఖల వారీగా సమీక్షించారు.

(పిటిసి, రాజన్న సిరిసిల్ల)

వాతావరణం

రాష్ట్రంలో నేటి నుంచి మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు 'పసుపు' రంగు హెచ్చరిక జారీ చేసింది. ఆదిలాబాద్ కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి తదితర జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.

(డెస్క్)

నాంపల్లి -కాల్పులు

హైదరాబాద్ లోని నాంపల్లి రైల్వే స్టేషన్ వద్ద నిన్న రాత్రి పోలీసులు జరిపిన కాల్పుల్లో దోపిడీ దొంగలుగా అనుమానిస్తున్న ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. రైల్వే స్టేషన్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను గుర్తించిన పోలీసులు.. వారిని ప్రశ్నించగా దుండగులు మారణాయిధాలతో దాడికి యత్నించారు. దీంతో అప్రమత్తమైన

పోలీసులు వారి నుంచి తప్పించుకునే ప్రయత్నంలో కాల్పులు జరిపారు. వీరిని దోపిడి దొంగల ముఠాగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ కాల్పుల్లో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. గాయపడినవారిని ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన అనీస్, రాజ్‌గా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు..

(హైదరాబాద్, పీటీసీ)

ఖమ్మం-ట్రైబల్ కమిషన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరుతున్నాయా లేదా అన్న విషయాన్ని దేశవ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో తెలుసుకుంటున్నట్లు జాతీయ గిరిజన కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ చెప్పారు. ఖమ్మం జిల్లాలో పర్యటిస్తున్న హుస్సేన్ నాయక్ ఈ రోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణలో గిరిజనుల భూ సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు..

(PTC, Khammam)